రేవంత్ పాలన కంటే.. కేసీఆర్ పాలనే ఉత్తమం

పూర్తి స్థాయి జాబ్ క్యాలెండర్ విడుదలయ్యే దాకా.. దీక్ష కొనసాగిస్తా అశోక అకాడమీ చైర్మన్ అశోక్

ఉస్మానియా దవాఖానలో ఐదో రోజు కొనసాగిన అశోక్ ఆమరణ నిరాహార దీక్ష

పరామర్శకు వస్తే పోలీసుల దాడి, మూతులు పగులగొట్టడమేంటి?: నిరుద్యోగ అభ్యర్థులు

ఉస్మానియాలో వైద్య చికిత్సలు పొందుతున్న అశోక్‌ను పరామర్శిస్తు న్న నిరుద్యోగ అభ్యర్థులు.

సుల్తాన్ బజార్, మార్చి 14: సీఎం రేవంత్ పాలన కంటే మాజీ సీఎం కేసీఆర్ పాలన ఎంతో ఉత్తమం అని నిరుద్యోగ అభ్యర్థులు అన్నారు. టెట్, మెగా డీఎస్సీ, గురుకులాలలో అన్ని పోస్టులకు గాను నోటిఫికేషన్లను వెంటనే వేయాలని డిమాండ్ చేస్తూ అశోక అకాడమీ చైర్మన్ అశోక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ దీక్ష గురువారంతో ఐదో రోజుకు చేరింది. నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలలో వెలుగులు చూడాలని గత ప్రభుత్వాన్ని దింపి కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతిస్తే తమకు ఒరిగిందేమీ లేదని అశోక్‌ను పరామర్శించేందుకు వచ్చిన నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఐదు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్‌ను పరామర్శించేందుకు వచ్చిన నిరుద్యోగ అభ్యర్థులపై పోలీసులు దాడి చేయడాన్ని అభ్యర్థులు తీవ్రంగా ఖండించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం కళ్ళు కాయలు కాస్తూ చూస్తున్న తమలాంటి అభ్యర్థులకు ఈ ప్రభుత్వంలోనూ నిరాశే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, నిరుద్యోగ అభ్యర్థులను కానిస్టేబుళ్లు పిడిగుద్దులు, విచక్షణారహితంగా కొట్టడంతో దెబ్బలు తీవ్రంగా తగిలి రక్త స్రావం అయ్యాయని వారు పేర్కొన్నారు. కేవలం పరామర్శించేందుకు వచ్చిన తమపై పోలీసులు దాడి చేయడాన్ని నిరుద్యోగ అభ్యర్థులు తీవ్రంగా ఖండించారు. కాగా, చైతన్యపురిలోని తన నివాసంలో నిరుద్యోగులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షను చేస్తున్న అశోక్‌ను బలవంతంగా పోలీసులతో మంగళవారం అర్ధరాత్రి ఉస్మానియాకు వైద్య చికిత్సల నిమిత్తం తరలించారు.

సీఎం కేసీఆర్ పాలన ఎంతో బెటర్ : నిరుద్యోగులు

ఉస్మానియా దవాఖానలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్‌ను పరామర్శించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు తరలి వచ్చారు. కాగా, ఉస్మానియా కులీకుతుబ్ షా బ్లాక్‌లోని నాల్గవ అంతస్థులో చికిత్స పొందుతున్న అశోక్‌ను పరామర్శించే సమయంలో అక్కడే కానిస్టేబుళ్లు నిరుద్యోగ అభ్యర్థులపై దాడి చేయడంతో దెబ్బలు బలంగా తగిలి రక్త స్రావమైంది. ఆగ్రహించిన నిరుద్యోగ అభ్యర్థులు బ్లాక్ ముందు నిరసనకు దిగారు. తక్షణమే అకారణంగా చేయి చేసుకున్న పోలీస్‌ను వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగాలు లేవని కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఉద్యోగాలు కావాలని అడిగితే పోలీసులతో కొట్టించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలన కంటే మాజీ సీఎం కేసీఆర్ పాలన ఎంతో బెటర్ అని అన్నారు.

పోలీసుల దాడిలో మూతి గాయపడినట్లుగా చూపుతున్న నిరుద్యోగ అభ్యర్థి చంద్రశేఖర్(చందు)

అన్ని పోస్టుల నోటిఫికేషన్లు విడుదలయ్యే వరకు దీక్ష : అశోక్

గత ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించలేదనే ఉద్దేశంతో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలతో పార్టీని రాష్ట్రంలో గెలిపించేందుకు నిరుద్యోగ అభ్యర్థులు ఎంతో కృషి చేశారన్నారు. ఫిబ్రవరి 1వ తేదీన అన్ని నోటిఫికేషన్లను విడుదల చేసి పెద్ద ఎత్తున ఉద్యోగాలను కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. కాగా, ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో ఖాళీలను భర్తీ చేసే విధంగా కాకుండా మమ అనిపించుకునేలా ప్రభుత్వం నోటిఫికేషన్లను ప్రకటించడం దారుణమన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లను అదే తరహాలో సంఖ్యను పెంచకుండా ఇవ్వడమేంటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

చిన్న సినిమాలకు ప్రభుత్వ మద్దతు

సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పతంగ్ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో తదితరులు

బంజారాహిల్స్, మార్చి 14: తెలంగాణ రాష్ట్రంలో చిన్న సినిమాలు తీసేవారికి ప్రభుత్వ పరంగా మద్దతు ఇస్తామని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నేపథ్యంగా త్వరలో విడుదల కానున్న 'పతంగ్' సినిమాకు సంబంధించి ఇటీవల విడుదల చేసిన సాంగ్ రికార్డు సమయంలో మిలియన్ వ్యూస్ దాటిన సందర్భాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ సభ్యులను మంత్రి కోమటరెడ్డి గురువారం అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్తతరం సినీ నటులు, దర్శక నిర్మాతలు ఇటీవల అనేక చిన్న సినిమాలు తీస్తూ మంచిపేరు సంపాదించుకుంటున్నారని ప్రశంసించారు. చిన్న సినిమాలతో అనేక మంది సినీ కార్మికులకు ఉపాధి లభిస్తోందని, ప్రభుత్వం తరపున చిన్న సినిమాలకు సాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హీరో వంశీ పూజిత్, హీరోయిన్ ప్రీతి పగడాల, ప్రణవ్ కౌశిక్‌తో పాటు ఇతర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

భూదాన్ భూముల్లో గున్న అక్రమ వ్యాపారం



సర్వోదయ మండలి మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా మహాసభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శంకర్ నాయక్

రాజేందర్ రెడ్డిని గాంధీభవన్ నుంచి తరిమి కొట్టి.. జైల్లో పెట్టండి సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శంకర్ నాయక్

మన్సూరాబాద్, మార్చి 14: గాంధీ భవన్ కేంద్రంగా భూదాన్ భూముల్లో అక్రమ వ్యాపారం చేస్తున్న భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. సర్వోదయ మండలి మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా మహాసభలను నాగోల్‌లోని సర్వోదయ మండలి కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సర్వోదయ మండలి మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కె.చందు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభలకు ఆర్.శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీభవన్ నుంచి గున్న రాజేందర్‌రెడ్డిని తరిమివేసి అతడి అక్రమాలపై సీబీఐ విచారణ చేయించాలన్నారు. దేశంలోనే మొదటిసారిగా భూములను దానంగా పోచంపల్లి గ్రామంలో వెదిరె రామచంద్రారెడ్డి ఇచ్చారని తెలిపారు. సదరు భూదాన్ భూములు అన్యాక్రాంతం, ఆక్రమణకు గురికాకుండా కాపాడుకోవాలని, అందుకోసం మరోసారి భూదాన్ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భూదాన్ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండాలంటే గున్న రాజేందర్‌రెడ్డి లాంటి భూభకాసురులను జైల్లో పెట్టాలన్నారు. ఖాళీగా ఉన్న భూములను అర్హులైన పేద రైతులకు, నిర్వాసితులకు పంపిణీ చేయాలని., లేకుంఏ రైతులను సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు చేస్తామని హెచ్చరించారు. మహాసభ అనంతరం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా కె.చందును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సహేదా బేగం, యాకూబ్ పాష, ధనమ్మ, శ్రీనివాస్, ఆరేకంటి రాములు, మేడం రాజేష్, కొమ్ము యాదగిరి, కమల, కొమ్ము రాములు, మున్నా, మైసాని శ్రీనివాస్, షమీమ్, హేమలత, విజయలక్ష్మి, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదల సేవల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కీలకం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సుల్తాన్ బజార్, మార్చి 14: తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలలో వైద్య ఆరోగ్య శాఖలోని గెజిటెడ్ అధికారులు కీలకంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. ఈ మేరకు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రూపొందించిన 2024 డైరీ, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కలీమోద్దీన్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రామాంజనేయులు, కోశాధికారి పి.చంద్రశేఖర్ రావు, సభ్యులు జి.నర్సింహా రెడ్డి, శ్యామల, శ్రీనివాసులు, మంజుల, విజయనిర్మల, రాజ్ కుమార్, చిట్టిబాబు, మురళీధర్‌రెడ్డిలతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు జోస్ అలుక్కాస్ వాటర్ ప్లాంట్

జూబ్లీహిల్స్, మార్చి 14: నగరంలోని మాసబ్‌ట్యాంక్ రెడ్‌క్రాస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బేగంపేట్ జోసలుకాస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా రూ.3.50 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్‌ను గురువారం నగర డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్ రెడ్డి.. రెడ్‌క్రాస్ చైర్మన్ మామిడి భీమ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. బేగంపేట్ జోసలుకాస్ షోరూమ్ మేనేజర్ మనోజ్, అసిస్టెంట్ మేనేజర్ అజిత్ జీ మీనన్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్‌ను డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్ రెడ్డి, తదితరులు

కౌస్తవ్ బౌరి రిషి శేఖర్ శ్రీరామ్

నీట్.. జేఈఈలకు ఆకాష్ అడ్మిషన్ కమ్ రిజిస్ట్రేషన్లు

జూబ్లీహిల్స్, మార్చి 14: నీట్.. జేఈఈలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ప్రశాంత చిత్తాన్ని అలవర్చుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు. ఆకాష్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో అడ్మిషన్ కమ్ స్కాలర్‌షిప్ టెస్ట్ కోసం నిర్వహించిన రిజిస్ట్రేషన్ డ్రైవ్‌లో ప్రముఖ టాపర్లు విద్యార్థులతో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఆకాష్ ఇనిస్టిట్యూట్ నుంచి 939 మంది విద్యార్థులు 99 ప్లస్ పర్సంటైల్‌ను, 143 మంది విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్ట్‌లో 100 పర్సంటైల్‌ను సాధించినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎనిమిది నుంచి 12 తరగతుల వరకు చదివే విద్యార్థులు టాపర్స్ నుంచి విన్నింగ్ ఫార్ములాను ఆకలింపు చేసుకోవాలని పేర్కొంటున్నారు. నీట్ 2023 టాపర్ ఆకాశియన్ విముక్త శర్మ మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షలను ఎప్పుడూ మిస్ చేయొద్దని పేర్కొన్నారు. ఒత్తిడి మధ్య విశ్వాసాన్ని ప్రోది చేసుకోవాలని నీట్ యూజీ 2023 ఏఐఆర్-3 కౌస్తవ్ బౌరి పేర్కొంటున్నారు. జేఈఈ మెయిన్-1 సెషన్ 99.99 పర్సంటైల్ శ్రీరామ్, నీట్ 2023 టాపర్ శివమ్ పటేల్, జేఈఈ మెయిన్ 2024లో 99.99 పర్సంటైల్ హార్దిక్ అగర్వాల్, ఏఐఆర్-5 జీట్ యూజీ-23 ధ్రువ్ అద్వాని, ఏఐఆర్ 26 నీట్ యూజీ-2023 డి.కథిరవన్, ఏఐఆర్ 101 నీట్ యూజీ 2023 సాన్వి గుప్తా తదితరులు విద్యార్థులతో తమ అభిప్రాయాలు పంచుకుంటూ స్థిరత్వం, ప్రశాంతాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

పర్యాటక అభివృద్ధిలో క్యాబ్ డ్రైవర్లే కీలకం

శంషాబాద్ రూరల్, మార్చి 14: పర్యాటక రంగ అభివృద్ధిలో క్యాబ్ డ్రైవర్లు కీలకమని సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాల్ తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో జీఎంఆర్ ఎయిర్ పోర్టు (శంషాబాద్)లో శిక్షణ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టూరిజం వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ పర్యాటక రంగంలో క్యాబ్ డ్రైవర్ల పాత్ర కీలకమని సూచించారు. టూరిజం కమిటీ కో-చైర్మన్ డి.రామచంద్రం మాట్లాడుతూ, పర్యాటక రంగంలో డ్రైవర్లు ఎంతో ప్రాముఖ్యత ఉందని వివరించారు. జీఎంఆర్ ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, 'అతిథి దేవోభవ, కష్టమరే దేవుడు' అనే పదానికి నిజమైన అర్థం వివరించారు. జీఎంఆర్ ఎయిర్ పోర్టులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ, జీఎంఆర్, అపోలో దవాఖాన, కోఠారి గ్రూపు, సోసైటి ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా భాగ్యస్వామ్యంతో శిక్షణ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. జపాన్ లాంటి దేశాలలో క్యాబ్ డ్రైవర్లు పర్యాటక రంగ అభివృద్ధిలో కీలకమని గుర్తించి వారికి ప్రత్యేకంగా గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 200 మంది క్యాబ్ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 14: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ పరీక్షల విభాగం, ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఏఎస్ఎల్‌పీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 23వ తేదీ నుంచి, బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ మూడో సెమిస్టర్ మెయిన్, రెండో సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షలను ఈ నెల 26వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు.

పరీక్షా ఫలితాల విడుదల

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ప్రొఫెసర్ తెలిపారు. ఎం.ఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఎం.ఫార్మసీ కోర్సుల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

ఎంబీఏ జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

వర్సిటీ పరిధిలోని ఎంబీఏ జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఎం.బీఏ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

కార్మికుల సమస్యలపై జల మండలి ఎండీకి వినతి

సిటీబ్యూరో, మార్చి 14(నమస్తే తెలంగాణ): వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు గురువారం ఎండీ సుదర్శన్‌రెడ్డిని కలిసి కార్మికుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న అప్‌గ్రేడేషన్, ఇతర విషయాలపై ఎండీతో చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎండీ త్వరలో అన్ని అంశాలపై చర్చించనున్నట్టు తెలిపారు. ఉద్యోగస్తులకు సమ్మర్ క్యాంపులు వెంటనే మంజూరు చేయాలని కోరడంతో అధికారులకు వెంటనే క్యాప్స్ ఇవ్వడానికి ఎండీ ఆదేశించినట్లు యూనియన్ నేతలు తెలిపారు. ఎండీని కలిసిన వారిలో యూనియన్ నేతలు పి.నారాయణ, జనరల్ సెక్రటరీ జయరాజ్ పాల్గొన్నారు.

రవీందర్ రెడ్డికి అభినందనలు

సిటీబ్యూరో, మార్చి 14(నమస్తే తెలంగాణ): జేఎన్టీయూ డైరెక్టరేట్ ఆఫ్ అటానోమస్ కాలేజీ అఫైర్స్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. బి.రవీందర్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్ఛాలతో గురువారం అభినందనలు ప్రకటించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.వెంకటేశ్వర్ రావు, యూనివర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ డా. ఎ.అరుణ కుమారి, డిప్యూటీ డైరెక్టర్ అడ్మిషన్స్ డా. సైదా నాయక్ చీఫ్ ఇంజనీర్ వీ.వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా.వెంకట్రామి రెడ్డి, ప్రిన్సిపల్ డా. నరసింహతో పాటు పలువురు ఉన్నారు.

నాణ్యమైన ఆహారంతోనే పోషకాల లోపానికి చెక్

ఎన్ఐఎన్ పరిశోధకులు

సిటీబ్యూరో, మార్చి 14(నమస్తే తెలంగాణ): నాణ్యమైన ఆహారంతోనే పోషకాహార లోపాన్ని అడ్డుకోవచ్చని పలువురు పరిశోధకులు వ్యాఖ్యానించారు. ప్రధానంగా అధిక పోషక విలువలు కలిగిన ఆహార పంటలపై దృష్టి సారిస్తే అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఢిల్లీ వేదికగా జరిగిన అంతర్జాతీయ పోషకాహార నిపుణుల సదస్సులో పలు దేశాల న్యూట్రిషనిస్టులు, పరిశోధకులు పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి జాతీయ పోషకాహార సంస్థ డైరెక్టర్ డా.హేమలత, ఎన్ఐఎన్ పరిశోధకులు భానుప్రకాష్‌తో పాటు 20 దేశాలకు చెందిన పోషకాహార, వ్యవసాయ రంగ నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసీఎంఆర్‌లోని ల్యాబోరేటరీలను సందర్శించడంతో పాటు, వాతావరణ మార్పులు, ఆహార పంటలపై ప్రభావం, పోషకాహార లోపం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లుగా తెలిసింది.



రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నీటి సమస్యలు రాకుండా రిజర్వాయర్ నిర్మించాలి

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 14: నీటి సమస్యలు తలెత్తకుండా రిజర్వాయర్లు నిర్మించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సెక్రటేరియట్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్‌కు గౌతంనగర్‌లో 5ఎంఎల్ రిజర్వాయర్‌ను త్వరగా పూర్తి చేయాలని, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌కు పెండింగ్ పనులతో పాటు కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గురువారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గౌతంనగర్‌లో ఇప్పటికే మంజూరైన రిజర్వాయర్ పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. రిజర్వాయర్ నిర్మించడం వల్ల గౌతంనగర్ డివిజన్‌లోని గుట్టలపైన ఉన్న ఇండ్లకు నీటి సరఫరాలో ఇబ్బందులు తొలగుతాయని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా కిశోర్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, రాము యాదవ్, అనిల్ కిశోర్, గౌలికర్ శైలేందర్, రావుల అంజయ్య, రమేశ్, పరమేశ్, ఇబ్రహీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలి

బీసీ భవన్‌లో మహాదీక్షలో ఎంపీ ఆర్.కృష్ణయ్య



మహా దీక్షలో మాట్లాడుతున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్, మార్చి 14: పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా విద్యార్థుల హాస్టల్ మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కాలేజీ, పాఠశాల, హాస్టల్, గురుకుల పాఠశాల విద్యార్థు స్కాలర్‌షిప్‌లు పెంచి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని గురువారం డిమాండ్ చేస్తూ చేపట్టిన మహాదీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్, గురుకుల విద్యార్థులు, 16 లక్షల మంది కాలేజీ విద్యార్థులు చాలీచాలని మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉద్యోగుల జీతాలు పెంచుతూ పోతున్న ప్రభుత్వం విద్యార్థుల ఉపకార వేతనాలను విస్మరిస్తుందని ఆరోపించారు. ఆరేండ్ల క్రితం నాటి ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు చెల్లిస్తుండటం వలన నాసిరకం ఆహారాన్ని అందిస్తున్నారని, ఉన్నతాధికారులు హాస్టళ్లను సందర్శించకపోవడం వల్లన విద్యార్థుల సమస్యలు పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల పూర్తి ఫీజుల స్కీమును పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. వేముల రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సుధాకర్, నందగోపాల్, చంద్రశేఖర్ గౌడ్, నరసింహ గౌడ్, కృష్ణ యాదవ్, నిఖిల్, హరీష్, ప్రవల్లిక, ఉమా, రినీతా, ఝాన్సీ, స్వాతి, యామిని తదితరులు పాల్గొన్నారు.

వీఎన్ఆర్ వీజేఐఈటీలో సాంస్కృతికోత్సవం

మహిళా విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న సినీ నిర్మాత సూర్యదేవర నాగవంశీ

దుండిగల్, మార్చి 14: నగర శివారు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్‌లోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎన్ఆర్ వీజేఐఈటీ) కళాశాలలో సిన్టిలేషన్స్-2కే24 పేరిట నిర్వహిస్తున్న కల్చరల్ ఫెస్ట్ గురువారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ తెలుగు చలన చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ, గౌరవ అతిథిగా సినీ నటుడు శివాజీరాజా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాధ్యాపకులు ఆచార్య డా.సి.డి. నాయుడు, సంచాలకులు ఆచార్య డా.బి. చెన్నకేశవరావు, డీన్ ఆచార్య డా.వై.పద్మ శాయిలు పాల్గొన్నారు. ప్రముఖ గాయనీ గాయకులు హరిచరణ్, రమ్య బెహరా, బ్యాండ్ ఎలీజియం ద్వారా దిన్‌కర్ కల్వ, ఈడీఎం కళాకారులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

వాతావరణ కథనాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి

జర్నలిజం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ సంపాదకులు కె.శ్రీనివాస్, తదితర వక్తలు

రవీంద్రభారతి, మార్చి 14: మానవాళి మనుగడకు ప్రధాన కారణమైన వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల కథనాలకు మీడియా రంగం తగు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రస్తుతం మీడియా సమకాలీన రాజకీయాలు, వ్యాపార సంబంధమైన అంశాలకు తప్ప ఎంతో కీలమైన వాతావరణ మార్పులపై వచ్చే కథనాలకు తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లేదని వారు అభిప్రాయపడ్డారు. యునైటెడ్ స్టేట్స్ కాన్సులేట్ జనరల్ సహకారంతో, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్సు (టీయూడబ్ల్యూజే), వ్యూస్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వాతావరణ మార్పులు' అనే అంశంపై రెండు పాటు జరిగే వర్క్‌షాప్ గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ, మానవ తప్పిదాలే ప్రకృతి వైపరీత్యాల రూపంల